తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
5 నవంబర్ 2025
పేజీలు : 08
Follow :

# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం!

- శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం
- భవనం పై పెచ్చులూడి కింద పడుతున్న వైనం
- వర్షం వస్తే నీటితో కురుస్తున్న గదులు
- బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వర్తిస్తున్న వైద్య సిబ్బంది
- వైద్యం కోసం ఆసుపత్రికి రావాలంటే ఇబ్బందులు పడుతున్న రోగులు, గర్భిణీలు, ప్రజలు





**చెన్నారావుపేట, నవంబర్ 4 (జనం సాక్షి):** చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనారోగ్యానికి గురైంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే భవనంలోని గదులు మొత్తం నీటితో కురుస్తున్నాయి. అంతేకాక భవనం పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. దీంతో శిథిలావస్థకు చేరిన భవనంలోని గదుల్లో బిక్కుబిక్కుమంటూ వైద్య సిబ్బంది విధులను నిర్వర్తిస్తున్నారు. వైద్యం కోసం ఆసుపత్రికి రావాలంటే రోగులు, గర్భిణీలు, గ్రామాలలోని ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వ పాలకులు వెంటనే శిథిలావస్థకు చేరిన భవనాన్ని మరమ్మత్తులు చేయించాలని లేకుంటే నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు, మండల ప్రజలు కోరుతున్నారు.

చెన్నారావుపేట మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని 2000 సంవత్సరంలో నిర్మించారు. 25 సంవత్సరాలకే భవనం మొత్తం శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే భవనంలోని గదులన్నీ నీటితో కురుస్తున్నాయి. అంతేకాక మిగతా 10లో..

### గదుల్లో పై పెచ్చులు ఊడి పడుతున్నాయి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలోని గదుల్లో పై పెచ్చులు ఊడి పడుతున్నాయి. భవనం మొత్తం శిథిలావస్థకు చేరింది. వర్షం వస్తే గదులు మొత్తం నీటితో కురుస్తున్నాయి. గదుల్లో కూర్చుని వైద్య సేవలు అందించాలంటే భయమేస్తుంది. ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు, ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. భవనం శిథిలావస్థకు చేరిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రభుత్వ పాలకుల దృష్టికి తీసుకువెళ్లాం. వెంటనే భవనాన్ని మరమ్మత్తులు చేయించాలి లేకుంటే నూతన భవనాన్ని నిర్మించాలి.

**సరోజ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని, చెన్నారావుపేట.**

# పోక్సో కేసులో నిందితునికి జీవిత ఖైదు

- 20 సం.లు కారాగార శిక్ష, బాధితురాలికి 10 లక్షల పరిహారం..
- దర్యాప్తు అధికారులను,కోర్టు అధికారులను, సిబ్బందిని అభినందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి



**ములుగు బ్యూరో, నవంబర్ 4 (జనం సాక్షి):** మంగళవారం నాడు ములుగు జిల్లా కోర్టు లో వాజేడు కి చెందిన పోక్సో కేసులో నిందితునిపై నేరము నిరూపణ జరిగి నిందితునికి జీవిత ఖైదు/20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. 9,000 జరిమానా విధించడం జరిగింది అని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఒక ప్రకటనలో తెలిపారు.అదే విధంగా బాధితురాలికి 10 లక్షల నష్ట పరిహారం అందించాలని తీర్పు వచ్చిందని తెలియచేశారు.

వాజేడు పోలీస్ స్టేషన్.ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వారు ఎస్ఐ హరీష్,మొదటి దర్యాప్తు అధికారి అశోక్ కుమార్,రెండవ దర్యాప్తు అధికారి: సంకీర్త్, స్పెషల్ పీపీ డి.రాంసింగ్, సిడివో జి.నాగరాజు,నిందితుడు సోడి సందీప్ తండ్రి రంగారావు, వయస్సు 21సం.లు,కులం ఎస్టీ కోయ,వృత్తి కూలి,గ్రామం బొమ్మనపల్లి,వాజేడు మండలం ములుగు జిల్లా కు చెందిన వ్యక్తి. నిందితునికి విధించబడిన శిక్ష జీవిత ఖైదు/ 20 సంవత్సరాల కారాగార శిక్ష మరియు 9,000/%-%రూపాయల జరిమానా విధించారు.పై కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు అశోక్ కుమార్ ని, సంకీర్త్ ని, కేసు ట్రయల్ ను సమర్థవంతంగా నడిపించిన పోలీస్ అధికారులను, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామ్ సింగ్, కోర్టు కానిస్టేబుల్ నాగరాజులను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# డిజిటల్ తెలంగాణలో మీసేవ పాత్ర కీలకం

- ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్

**ములుగు ప్రతినిధి, నవంబర్ 04(జనంసాక్షి) :** తెలంగాణ మీసేవ అవతరణ దినోత్సవ సందర్భంగా ములుగు జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సామాజి దేవేందర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి మీసేవ ద్వారా దాదాపు 32 డిపార్ట్మెంట్లు నుండి 400లకు పైగా సర్వీసులను డిజిటల్ రూపంలో అందిస్తున్నామన్నారు. నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతూ మరింత స్మార్ట్ మరియు డిజిటల్ తెలంగాణను నిర్మించడానికి మా వంతు మీసేవ తరుపున ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామన్నారు. టీయాప్ ఫోలియో %ఆ% టీవాలెట్ లాంటి మొబైల్ యాప్ ల ద్వారా మీసేవ సర్వీస్ లను ప్రజల ఇంటి వద్దకే చేర్చామన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 55 మీసేవ కేంద్రాలు కలవు దీనిద్వారా జిల్లాలోని 174 గ్రామాలకు అన్ని రకాల డిజిటల్ సేవలను అందిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలోనే చాలా కొత్త సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చామని, మిగతా 10లో..

# ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. మంగళవారం పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 15న ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించతలపెట్టామని ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ సి. హెచ్. రమేష్ బాబు తెలిపారు. 15న నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్, బ్యాంకు, చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు పోలీసు ఉన్నతాధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు, న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, ఏఎస్పి నరేష్ కుమార్, డిఎస్పిలు సంపత్ రావు, సూర్యనారాయణ, సిఐ లు పెద్దన కుమార్, నరేష్ కుమార్, మల్లేష్ యాదవ్, నాగార్జునరావు, ఎసైలు పాల్గొన్నారు.

### ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత

**సాధ్యం : సీనియర్ సివిల్ జడ్జి నాగరాజ్**

మహిళలు చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని, రక్షణ పొందాలని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సాధికారత అనే అంశం పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియోగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తిచేసిన పదిహేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్, శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు జి. అఖిల, కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను అరికట్టండి

## ఏడిఏ కు రైతు రక్షణ సమితి వినతి



**పరకాల, నవంబర్ 4 (జనం సాక్షి):**జిల్లాలో రైతులు నకిలీ విత్తనాలకు బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలం గాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పిలుపునిచ్చారు. పర కాల వ్యవసాయ అభివృద్ధి అధికారి (ఏడీఏ) కార్యాలయానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని పేరు లేని కంపెనీలకు చెందిన దళారీలు గ్రామాలకు చేరుకుని అధిక దిగుబడులు వస్తాయని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలకు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండానే రైతులకు విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు.నకిలీ విత్తనాలు వాడితే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడవలసి వస్తుందనీ, రైతులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. అవసరమైతే ముందస్తు ఒప్పందాల ద్వారా పంట సాగు చేయాలి అని కిషన్ రావు సూచించారు.తుఫాను కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు మళ్లీ మొక్కజొన్న పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నకిలీ విత్తనాలతో పరిస్థితి మరింత దయనీయమవుతుందని ఆయన హెచ్చరించారు.జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి సమా చారం అందించాలని సమితి అధికారులు ఏడీఏను కోరారు. ఈ కార్యక్రమంలో నాగూర్ల రాజీవ్, మోడే బాసిడి బాపూరావు, జుంక జువ్వ రవి, రైతు రక్షణ సమితి సంఘం రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం కృషి



**తొర్రూరు , నవంబర్ 04 (జనం సాక్షి) :** గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి అన్నారు. మంగళవారం విలేకరులతో రాజమౌళి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులే పల్లెలకు పట్టుకొమ్మలని గ్రామీణ వైద్యులు లేని గ్రామం ఆరోగ్యంగా ఉన్న దాఖలాలు లేవని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ ప్రజలను ఆర్థికంగా చితికి పోకుండా కాపాడడంలో గ్రామీణ వైద్యుల సేవ ఎనలేనిదని అలాంటి గ్రామీణ వైద్యుల ను ప్రభుత్వం విస్మరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామీణ రైతులందరినీ ఐక్యం చేసి పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా రక్షణ పై అవగాహన కార్యక్రమం




**ఏటూరునాగారం,నవంబర్ 04(జనంసాక్షి).**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో మహిళ రక్షణ కార్యక్రమాలపై (ఇవిటిజింగ్, అత్యాచారాలు, సైబర్ క్రైమ్, యాంటీ ర్యాగింగ్) వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక ప్రారంభించి మాట్లాడుతూ, మహిళలు వివిధ సమస్యల పట్ల అప్రమత్తతతో ఉండాలని, అలాగే సైబర్ సమస్యల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం షీ టీం ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఇంచార్జ్ సమూలాల్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఇవ్టీజింగ్ సంబంధించి వివిధ విషయాల పై అవగాహన కల్పించారు. అనంతరం షీ టీం స్పెషల్ వింగ్ రిసోర్స్ పర్సన్స్ మిరాజ్ మరియు స్వాతి మాట్లాడుతూ మహిళలకు పి సేఫ్ ఆప్ గురించి మరియు వారికి ఏమైనా సమస్యలు ఎదురైతే 1930, 181,100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్లు చేసి రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాదిలోపు నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తా

## స్టేషన్ ఘన్పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి



స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 04 ( జనం సాక్షి ) : నవంబర్ 2026వరకు ఇంటిగ్రెటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణాలను పూర్తి చేసి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. పట్టణ కేంద్రంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రెటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 100పడకల అస్పత్రి నిర్మాణ పనుల ను అధికారులు, కాంట్రాక్టర్లతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు తగ్గకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పరిపాలన,వైద్యసేవలుఅందించాలనే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. నవంబర్ 2026 నాటికీ నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తామని అన్నారు. భవనాలు నిర్మించడ మే కాదు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలు ఏర్పా టు చేయనున్నట్లు తెలిపారు. 100పడకల అస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలు ,మెడికల్,నాన్ మెడికల్ సిబ్బంది, ఇతర అవసరలకు సంబందించిన జాబితా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అస్పత్రి నిర్మాణం పూర్తి అయ్యే నాటికీ అన్ని వసతులు, సౌక ర్యాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో అడిగిన వెంటనే కాదనకుండా నిధులుమంజూరు చేస్తున్నా రని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గానికి 1400కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయని అందులో వివిధ పనులు ప్రారంభమై పనులు కొనసాగుతున్నా యని వెల్లడించారు. 1400కోట్ల అభివృద్ధి పనులను 18నెలలలో పూర్తి చేసే దిశగా ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిలో కలిసి రావాలని, సహకారం అందించాలని కోరారు. కేటీఆర్ అధికారంకోల్పోయిన అహంకారం కోల్పోలేదని అందు కే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కేటీఆర్ ముందు నీఇంటి వ్యవహారం చక్కదిద్దుకోని ఆతర్వాత ఇతరులనువిమర్శించాలని సలహాఇచ్చారు. ఈ కార్య క్రమంలో ప్రజాప్రతినిధులు, ఆర్డీవో, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ, ఆర్ అండ్ బి శాఖఅధికారులు,ఇతర శాఖల అధికారు లు, కాంట్రాక్టర్లు, నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలకు అడ్డాగా బెల్లంపల్లి

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక



**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణం కబ్జాలకు అడ్డాగా మారిందని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలోని 85 డీప్ నుంచి మొదలు కొని 65 డీప్ వరకు ప్రభుత్వ, సింగరేణి భూములను కబ్జా చేస్తున్నారని, అరికట్టాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. చిన్న చిన్న రూములు కట్టి మరీ మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నంబర్లు తెచ్చి అమ్ముకుంటున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు బెల్లంపల్లిలో కోకొల్లలుగా కొనసాగుతున్నా సింగరేణి ఎస్అండ్ పిసి తొలగించినట్లు నటిస్తున్నారు తప్ప నివారించడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కబ్జాకు పాల్పడిన వారిపై చట్టరీత్యా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో కబ్జా రాయుళ్ళు పెచ్చరిల్లి పోతున్నారని అన్నారు. రాజకీయ నాయకులు కుమ్మక్కై కబ్జాల పర్వం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పేదవాడు మామూలు ఇల్లు కట్టుకుంటే ఆగమేఘాల మీద ఎస్అండ్ పిసి తొలగిస్తూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తారని అన్నారు. గత కాంగ్రెస్ హాయంలో 50 పైచిలుకు ఇందిరమ్మ గృహాలు నిర్మించారని, చివరి బిల్లులు రాక ఆ ఇందిరమ్మ గృహాలలో ఉండేం దుకు అనుమతి లేనందున ఇప్పటి వరకు 50 ఇందిరమ్మ గృహాలు శిథిలా వస్తలో ఉన్నాయని, వాటిపై కొంత మంది భూ కబ్జాదారుల కన్ను పడి ఏకంగా హద్దులు నిర్మిం చుకొని పోల్స్ వేశా రన్నారు. ప్రభుత్వ భూమి దురాక్రమణకు గురైతే పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూసు న్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జాలకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపే దలకు కోసం పోరాటం చేస్తామని, దీనికి పూర్తి బాధ్యత సంబంధిత అధికారులదే అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణిరామ్ సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాలా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో మున్సిపల్ సిబ్బంది నిరసన




**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం మున్సిపల్ సిబ్బంది నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తన ఛాంబర్ లో రోడ్డు వెడల్పు కార్యక్రమంపై డీఈ సాయికిరణ్ తో చర్చిస్తున్న సమయంలో దేవి నవీన్ అనే వ్యక్తి తాను లాయర్ ను అని చెప్పి అనుమతి లేకుండా కమిషనర్ ఛాంబర్ లో చొరబడి మీరు ఎవరు మా సిఎస్ఐ స్కూల్ కాంపౌండ్ వాల్ కూల్చడానికి అంటూ అశ్రద్ధగా, అహంకారంగా ప్రవర్తించాడు. డీఈ సాయికిరణ్ పై, కుటుంబ సభ్యులపై అసభ్య పదజాలంతో దుషించాడు. ఈ ఘటన అనంతరం మున్సిపల్ సిబ్బందితో కలిసి దేవి నవీన్ పై పిర్యాదు చేశారు. ఈదుర్ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపినట్లు మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ వివరించారు. నిరసన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుని బాధ్యత

## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్



**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి)**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. మంగళవారం బెల్లంపల్లి పట్టణంలోని వన్ టౌన్ పరిధిలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహనా సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుని బాధ్యత అని, దీనిని నివారించడానికి ప్రజలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇటీవల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని పలు సూచనలు ఇచ్చారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్క డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు సంబంధిత డాక్యుమెంట్లను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. వాహనదారులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యం చేయకుండా ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే దానివల్ల జరిగే నష్టం పూడ్చలేనిదని, కుటుంబాలు రోడ్డున పడి అనాథలు కాకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరిస్తూ రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం వన్ టౌన్ సీఐ శ్రీనివాస రావు మాట్లాడుతూ వాహనదారుడు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉంటూ కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మోటార్ సైకిల్ పైన వెళ్లేవారు హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదకరమని, అది క్షమించరాని నేరమన్నారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు అతివేగంగా వెళ్లకుండా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్ రోడ్డు ప్రమాదాలకు కారణం అని సూచిస్తూ, ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ లు కలిగి ఉండాలన్నారు. వాహనాన్ని నడిపే ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన ప్రతి డాక్యుమెంటును కలిగి ఉండాలని, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో జరిగే రోడ్డు ప్రమాదాల గురించి వివరిస్తూ వాటిలో ఎక్కువగా యువత అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం, మత్తు పదార్థాలను సేవించి రోడ్డు ప్రమాదాల కారణమవుతున్నారని వివరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడకూడదని, అలా చేయడంవల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. వాహనదారుడు పాఠశాల వద్ద, ఆస్పత్రిలో వద్ద, జన సమూహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో హారన్ ను ఉపయోగిస్తూ నెమ్మదిగా వెళ్లాలని సూచించారు. రోడ్డు మలుపుల వద్ద, జంక్షన్ల వద్ద స్పీడ్ తగ్గించుకొని వెళ్లాలన్నారు. పోలీసులు వెహికల్ చెకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించేది రోడ్డు ప్రమాదాల నివారణ కోసమేనని దీనిని ప్రజలు అర్థం చేసుకొని పోలీసులకు సహకరించాలని సూచించారు సిఐ కే శ్రీనివాసరావు రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞను చదివి ప్రతి ఒక్కరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బెల్లంపల్లి పట్టణ వార్డు కౌన్సిలర్లు, ఆటో డ్రైవర్లు, ఇతర వాహనదారులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై బీజేపీ దీక్షను జయప్రదం చేయాలని

## రంగు రాము



పెద్దవంగర నవంబర్ 04 (జనం సాక్షి) స్థానిక సమస్యలపై ఈ నెల 06న జనగామలో జరిగే 24 గంటల దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు భాస్కర చారి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రంగురాము మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడి ప్రజలు నిత్యం సమస్యలతో బాధపడుతున్నారని ,మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో రైతుల వివరాలు సేకరించి తక్షణమే నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎకరాకు యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ బీజేపీ పట్ల సానుకూల దృక్పథం తో ఉండే విధంగా నిరంతరం కృషి చేయాలని,స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ఈ దీక్షలో బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధ్యక్షులు సౌధ రమేష్,ఉపాధ్యక్షులు ఆనంద్,వెంకన్న ,కార్యదర్శి సుధాకర్,మండల నాయకులు కిరణ్,గణేష్, బాలు,ప్రసాద్,రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



పెద్దవంగర 04(జనం సాక్షి )పురుగుల మందు తాగి ఓ యువకుడుమృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం భద్రు తండలో జరిగింది. ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రతండాకు చెందిన ధరావత్ సోమాని (40), అనిత దంపతులకు వివాహం అయిన కూతురు, వివాహం కాని కుమారుడు ఉన్నారు. తమకు ఉన్న ఒక ఎకరం 20 గుంటల కొద్దిపాటి వ్యవసాయం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నారు. ఇటీవల కూతురు వివాహం చేశారు. వ్యవసాయ పెట్టుబడులకు తెచ్చిన అప్పులు పెరిగిపోవడంతో గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమాని అని మద్యానికి బానిస అయ్యాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో జీవితం మీద విరక్తి చెంది సోమాన్నిమధ్యాహ్నం క్రిమిసంహారకమందు తాగాడు. గమనించిన చుట్టుపక్కల తండా వారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వారు చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం కు తరలించారు. పరీక్షించిన వైద్యుడు సోమాన్ని అప్పటికే మృతి చెందాడని అన్నారు అతని భార్య ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి మెనూ తప్పక పాటించాలి : సిడిపిఓ శ్రీలత



**ఖానాపూర్ నవంబర్ 04 (జనం సాక్షి)**అంగన్వాడి కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిడిపిఓ శ్రీలత అన్నారు. మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లు, ఆయాల తో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్వాడీ కేంద్రాలను సమయపాలన పాటించి తెరవాలని మెనూ తప్పక పాటించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చిన చిన్నారులను తిరిగ తల్లిదండ్రులకు అప్పజెప్పాలన్నారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు రాకుండా క్రమ పద్ధతిలో కేంద్రాల నిర్వహణ జరగాలని అన్నారు. అలాగే ఆయాలు చిన్నారులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల పరిసరాలలో గుంతలు మురికి కాలువలు ఉన్న ప్రాంతంలోకి చిన్నారులు వెళ్లకుండా చూసుకునే బాధ్యత ఆయాలపై ఉంటుందన్నారు. విధులపై నిర్లక్ష్యం వహించినా, విధులకు హాజరు కాకపోయినా శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా సిడిపిఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సూపర్వైజర్లు శ్యామల, ప్రేమలత, రాధా లతోపాటు సీనియర్ అసిస్టెంట్ పద్మారాణి లు ఉన్నారు.

## రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహారం ఇవ్వాలి

**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 04 ( జనం సాక్షి ) :**మొంథా తుపాన్ తో నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల నష్టపరిహారం ఇవ్వాలని బిజెపిపార్టీ చిల్పూర్ మండలాధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై చిల్పూర్ బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో బిజెపి జనగాం జిల్లా అధ్యక్షుడు సౌద రమేష్ ఆదేశానుసారం చిల్పూ ర్ తహసిల్దార్ విజయ్ కుమార్ కి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా చిల్పూర్ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ మొన్న కురిసి న మొంథా తుపాన్ తో మండలంలోని వివిధ గ్రామాల లో వరి, మొక్కజొన్న, పత్తి,కూరగాయ పంటలు చాలా వరకునష్టపోయారని ,రాష్ట్రప్రభుత్వం వెంటనే స్పందిం చి పూర్తి స్థాయిలో సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జనగాం జిల్లా మీడియా కన్వీనర్ కాదుగాయ రమేష్,చిల్పూర్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పిట్టల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్,ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు కందుకూరు రజినీకార్,నాయకులు సాదం రామరాజు యాదవ్,ముక్కెర రమేష్ యాదవ్,దోరం శ్రీనివాస్ యాదవ్,కట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు




**చెన్నారావుపేట, నవంబర్ 4 (జనం సాక్షి):** ఏఐటియుసి 106 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ మార్కెట్ హమాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునిశ్వర్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఆటో డ్రైవర్ల కు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అక్కపెల్లి రమేష్, అరిగెల రాజు, కుమారస్వామి, భద్రయ్య, పాణి, వీరస్వామి, రఘు, మల్లయ్య, రమేష్, సదయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజాస్వామ్య లక్ష్యమే మాస్ లైన్ మార్గం

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు

**చెన్నారావుపేట, నవంబర్ 3(జనం సాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారమే మార్గంగా ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తూ నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని తీసుకురావడమే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ పనిచేస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. మంగళవారం అమరవీరుల సంస్మరణ సభలలో భాగంగా మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అనేకమంది అమరులను పేరుపేరున నవంబర్ 1 నుండి 9 వరకు గ్రామ గ్రామాన అమరులను స్మరించుకుంటూ సంస్మరణ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పాలకవర్గాల దోపిడీ, దౌర్జన్యాలపై సామ్రాజ్యవాదాన్ని తుద ముట్టించే విధంగా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నుండి మొదలుకొని పొట్ల రామనరసయ్య, దేవులపల్లి వెంకటేశ్వర్లు, తరిమెల నాగిరెడ్డి, పైల వాసుదేవరావు, రాయల సుభాష్ చంద్రబోస్, దొరన్న, కోటన్న, బాటన్న, వెంకటకృష్ణారెడ్డి లాంటి అనేకమంది అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు విప్లవ ఉద్యమాలను ఉధృతం చేస్తూ పాలకవర్గాలను గద్దె దించి ప్రజాస్వామ్యాన్ని దక్కించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కామ్రేడ్ పాలడుగు కృష్ణన్న, ఎల్లన్న, భోగ శ్రీరాములు, సురేషన్న, గణేష్, గడ్డం వెంకన్న, సుజాత, నిమ్మగడ్డ సరోజన, కుమార్, వెంకన్న లాంటి అనేకమంది పోరు బాటలోనే నేలకొరగడం జరిగిందని తెలిపారు. దోపిడీ లేని పీడనలేని నూతన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకున్నప్పుడే అమరులకు నిజమైన నివాళులు అర్పించడం జరుగుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య, లింకాలపల్లి ఐలయ్య, స్వరూప, బాబు, రాజు, గోపి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 04 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం పుర స్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగం ఁంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లించి అష్ట దళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపిం చుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శిం చుకుని తీర్థ ప్రసాద ఁములు స్వీకరించినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులు మద్దతు ధర కోసం జాగ్రత్తలు పాటించాలి



**పరకాల, నవంబర్ 4 (జనంసాక్షి):** పత్తి రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రా ల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని పరకాల వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించే రైతులకు పలు సూచనలు చేశారు. పత్తి పంటలో తేమ శాతం 8 నుండి 12 కు మించకుండా వారికి కేటాయించిన కేంద్రాల్లోనే విక్రయించాలని, వర్షాల కారణంగా తడిసిన పత్తిని ఆం ఁబెట్టాలని, కొనుగోలు కేంద్రాల కు తీసుకు వెళ్లే క్రమంలో వాతావరణ మార్పుల వల్ల వర్షాలు పడినట్లయితే టార్పాలిన్ కవర్లతో పత్తిని కప్పి కొను గోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలన్నారు. నాణ్యమైన పత్తిని తీసుకువెళ్లి 8110 రూపాయల మద్దతు ధరను పొందాలని కోరారు.

## మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తాటికొండ విద్యార్థులు



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 04 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో టీ - శాట్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ వారు నిర్వ హించిన ఉపన్యాస, క్విజ్ పోటీలలో తాటికొండ ఉన్న త పాఠ శాల పదవ తరగతి విద్యార్థులు ఎన్ శ్రీమన్, బి రాజు లు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపన్యాస పోటీ లో శ్రీమన్ ప్రధమ స్థానంలో, క్విజ్ పోటీలో బి రాజు ద్వితీయ స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యా యులు పెనుమాటి వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విజేతలకు మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజే శారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల విద్యా ర్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా విజే తలైనవిద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు పెనుమాటి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్,మురళి,శ్రీనివాస్, రవీందర్, కృపమ్మ, సోమేశ్వ రి, అనసూయ, పిడి ప్రమోద్ తదితరులు అభినందించారు.

## కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి



**కాటారం నవంబర్ 4(జనంసాక్షి) :**కాటారం మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన చల్లా దేవేందర్ వయసు 36 అనే వ్యక్తి ఈరోజు మధ్యాహ్నాం తన ఇంటి వద్ద మోటార్ సరిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి మృతి చెందాడు. వ్యవసాయ కుటుంబానికి చెందిన దేవేందర్ మృతి పట్ల వారి కుటుంబం ఆవేద గురవుతున్నది. కుటుంబానికి ఒకే కుమారుడు కావున తల్లి ఏడుపుతో గ్రామంలో విషాంత ఛాయలు నెలకొన్నాయి.

# యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

- ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్
- తొర్రూరు , యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తెలిపారు




**తొర్రూరు , నవంబర్ 4 (జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం ప్రారంభమైంది. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభ సమావేశం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాములు అధ్యక్షతన నిర్వహించారు.కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వాల్యా నాయక్, సుజాత లతో కలిసి జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడారు.యువత శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, నేటి యువతే దేశ భవిష్యత్తు అన్నారు. శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగితేనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు పరిశోధనాత్మక దృష్టిని పెంపొందించుకోవాలని కోరారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు చురుగ్గా పాల్గొనాలని కోరారు.ప్రిన్సిపాల్ బి. రాములు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలతోనే పరిపూర్ణ పౌరులుగా మారతారని తెలిపారు. యువత సమాజానికి మార్గదర్శకులు కావాలని,శాస్త్రీయ దృక్పథం ఉన్నప్పుడే వారు సమాజంలో సానుకూల మార్పులు తీసుకురాగలరని తెలిపారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వలంటీర్ ఒక మార్పుకు దారి చూపే దీపం కావాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,సామాజిక చైతన్యం, శాస్త్రీయ దృక్పథం అలవడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ జి. మోహన్ రెడ్డి, పాఠశాల హెచ్ఎం జి.తనూజ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంజుల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతి కుమార్, ఉపాధ్యాయులు యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి

- బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి
- ఎంసిపిఐయూ డిమాండ్



**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని, ప్రస్తుత బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలని ఎంసిపిఐయూ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎంసిపిఐయూ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు నిరసన చేపట్టారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో బస్టాండ్ నుంచి కాంట వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నందున బస్సులను బస్టాండ్ లోనే నిలిపివేస్తున్నారని, బస్టాండ్ వచ్చే ప్రయాణికులకు నీటి సౌకర్యం లేదని, బాత్రూంలు అపరిశుభ్రంగా వుంటున్నాయిని అన్నారు. బస్టాండ్ ఏరియాలో చుట్టుప్రక్కల పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, బస్టాండ్ ఆవరణలో కరెంటు లేక, వీధిలైట్లు లేక, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్టాండ్ లోపలకి ఉండటం వల్ల పోలీసుల ఆధ్వర్యంలో రాత్రిపూట ఒక్కసారైనా బస్ స్టాండ్ లోపల పర్యవేక్షించాలని కోరారు. బస్టాండ్ సమస్యలు పరిష్కరించాలని, సమస్యలను పరిష్కరించకుంటే ఆసిఫాబాద్ డిపో మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి అరెపల్లి రమేష్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మలందరు దీపారాధనలో పాల్గొనాలి

**నస్పూర్ (జనంసాక్షి):** కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని నేడు విశ్వకర్మలందరు సిసిసి వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన గల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయంలో దీపారాధన చేయాలని విశ్వకర్మ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్ణకంటి నర్సింహచారి నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మనవి చేశారు.అనంతరం విశ్వకర్మలు అందరూ కలిసి నర్సింహ చారిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ చారి,కొత్తూరి రాజమౌళి, ఉప్పుల సత్యనారాయణ, ఊట్ల చంద్రమౌళి,వసంతాల గురువయ్య పాల్గొన్నారు.




## పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి

### మానుకోట జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



**గూడూరు,నవంబర్ 04 (జనంసాక్షి):** గూడూరు మండలంలో రైతులు పండించిన పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని మానుకోట జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తెలిపారు.మంగళవారం గూడూరు మండలం బోల్లేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎండీ అబ్దుల్ మాలిక్, విస్తరణ అధికారితో కలసి పంటల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల.ఈసందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ గూడూరు మండలంలో పత్తి,వరి, మొక్కజొన్న, వేసిన రైతులు వారు వారి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఆన్ లైన్ లో నమోదు చేయించుకోవాలని,అనంతరం కాపాస్ కిసాన్ యాఫ్ పై జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతులకు అవగాహనా కల్పించారు. ఈకార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న కళాశాలల నిరవధిక బందు

**సారంగాపూర్,నవంబర్ 4 (జనంసాక్షి):** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ ,పీజీ కళాశాలల మానేజ్మెంట్ అసోసియేషన్ ,పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని కళాశాలలతో పాటు సారంగాపూర్ మండలంలోని ఏకలవ్య, పద్మా వతి డిగ్రీ కళాశాలాలు నిరవధిక బంధును రెండవరోజు కొనసాగిం చాయి.గత నాలుగు సంవత్సరాలనుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ, పెండింగ్ లో ఉన్న ఫీజుల ను విడుదల చేయక పోవడం వల్ల కళాశాలల ఖర్చుల నిర్వహణ, సిబ్బందికి జీతాలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.పెండింగ్ బకాయిలను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్ అహ్మద్ పాషా, శ్రీనివాస్, యాజమాన్యం సభ్యులు రమేష్, గణేష్ అధ్యాపక బృందం రాజేశ్వర్, సాయికుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు వెడల్పులో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలి

## సిపిఎం డిమాండ్




**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పులో నష్టపోయిన చిరు వ్యాపారులకు, గృహ యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, ఏరియా కార్యదర్శి గుమాస అశోక్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో రోడ్డు వెడల్పు కారణంగా చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చెయ్యకుండా దుకాణాల కూల్చడం, పేదలను వీధిపాలు చెయ్యడం సరైనది కాదన్నారు. ప్రభుత్వము, అధికారులు బాధితుల తరుపున ఆలోచించాలన్నారు. రోడ్డు వెడల్పులో కూల్చి వేసిన షాపులకు, గృహాలకు నష్టపరిహారం చెల్లించి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. నివాస గృహాలు, షాపులు కూల్చకుండ అభివృద్ధి చేపట్టాలన్నారు. నష్ట నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే చిరు వ్యాపారులైన చికెన్, చాపల, పండ్ల బండ్లు, బజ్జీల దుకాణాలు, చెప్పులు కుట్టుకునే వాళ్ళు, టేలాలు, చాయ్, టిఫిన్ దుకాణాలు కూల్చి వేశారని, వీరందరూ పేదలు, రోజు వారి ఆదాయం పైనే ఆధారపడి జీవించే వాళ్ళు, ఈలాంటి వాళ్ళను రోడ్డుపై పడేసి వారి కుటుంబ సభ్యుల జీవితాలతో చెలగాటం అడడం ఎంతవరకు సరైనది కాదన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ థియేటర్ నుండి బజార్ ఏరియా బ్రిడ్జి వరకు, బస్టేలల్లో రోడ్డు వెడల్పు కోసం ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న కూల్చివేతలు నిలిపి వేయాలన్నారు. లేకుంటే సిపిఎం ప్రత్యక్ష పోరాటాల్లోకి, నిరసన కార్యక్రమాల్లోకి దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి అబ్బోజు రమణ, జిల్లా కమిటీ సభ్యులు దాగం రాజారాం, ఏరియా నాయకులు చల్లూరి దేవదాస్, దాగం పాయిరాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ – రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొన సాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతరాజుల తిరుపతి, ఆరెల్లి కుమార్, కోదాటి మల్లేష్, శ్రీనివాస్‌పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 4 (జనం సాక్షి) :** భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంట వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయా లన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మరామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగీలాల్, తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, పాల్గొన్నారు.

# నేడు సోమేశ్వరుడి గుట్టపై అఖండజ్యోతి దర్శనం

## హాజరుకానున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, నవంబర్ 04(జనంసాక్షి)** శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయం గుట్టపై కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని 5న (నేడు) బుధవారం గిరిప్రదక్షిణ అఖండజ్యోతి భక్తులకు దర్శనం కానుంది. స్వామి వారిని దర్శించుకు నేందుకు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి గుట్టపై పదకొండేళ్ల క్రితం ఒక పెద్ద బౌలు ఏర్పాటు చేసి 2 క్వింటాళ్ల నూనె పోసి అఖండజ్యోతిని దర్శనం కోసం ఏర్పాటు చేశారు. అఖండజ్యోతి దక్షిణ భారతదేశంలో మూడు దేవాలయాలున్నాయి. వాటిలో కేరళలోని శబరిమలై, తమిళనాడులోని అరుణాచలం దేవాలయం, మూడోది శ్రీ సోమేశ్వరలక్ష్మీ నర్సింహస్వామి ఆలయం. ప్రతి ఏడాది కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేసి అనంతరం అఖండజ్యోతిని వెలిగిస్తారు. ఈ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తన్మయత్వం చెందుతారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరవుతున్నారు. అఖండజ్యోతి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి భక్తులు అత్యధికంగా హాజరవుతారని ఆలయ ఈవో మోహన్ బాబు తెలిపారు. మంగళవారం సీఐ జానకిరాంరెడ్డి గుట్ట పరిసర ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు నిర్వహించనున్నట్లు సీఐ జానకిరాంరెడ్డి తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని గ్రామాలలో ఏర్పాటు చేయాలి




పెద్దవంగర నవంబర్ 04(జనం సాక్షి )ఖరీఫ్ (రబీ) సీజన్ 25– 26, ధాన్యం కొనుగోళ్లలో అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలిజిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదికలో జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కృష్ణవేణి, తహసీల్దార్ మహేందర్, శ్రీనివాస్ సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు నిర్వహణ తీసుకోవలసిన జాగ్రత్తలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ 25–26, సీజన్లో ధాన్యం సేకరణ కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రవాణా, కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లు, జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసే ధాన్యాన్ని రవాణా చేసే విషయంలో రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పగడ్బందీగా చర్యలు తీసుకుని ముందుకు సాగాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచనల ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు.సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, తదితర ఏజెన్సీల ద్వారా ఏరా్పటుచేసిన కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల అంశం రైతులకు పూర్తి అవగాహన కల్పించి రైతులను చైతన్యపరిచాలన్నారు.ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం రవాణా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద తీసుకుంటున్న చర్యల గురించి హాజరైన సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా రైతులతో ప్రేమ పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సహకార, వ్యవసాయ, పౌరసరఫరాలు, రైస్ మిల్లర్లు కాంట్రాక్టర్స్, హమాలీలు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గ రైతులకు సమాన న్యాయం చేయాలి



**భీమదేవరపల్లి నవంబర్ 4 (జనం సాక్షి):** ఇటీవలి మ్నెత తుఫాన్ వరదల కారణంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పంటలకు జరిగిన భారీ నష్టానికి ప్రభుత్వం సమాన న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గత కొద్ది రోజుల క్రితం వరద బాధితులను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కొంతమంది రైతులను మాత్రమే కలవడం విచారకరమని ఆయన పేర్కొన్నారు.హుస్నాబాద్ మార్కెట్ యార్డులో ధాన్యం పోసిన కొంతమందికే నష్టపరిహారం అందగా నిజంగా పంటలు వరదల్లో కొట్టుకుపోయిన రైతులను విస్మరించారని వెంకటస్వామి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. భీమదేవరపల్లి మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన రైతులు గోనెల సంపత్ (160 క్వింటాళ్ల ధాన్యం), నూనుగోప్పుల ఎల్లయ్య (80 బస్తాలు),గుర్తు రవి (120 బస్తాలు), ఐలయ్య (100 బస్తాలు) వాగులో కొట్టుకు పోయినట్లు తెలిపారు .అలాగే వంగర గ్రామానికి చెందిన ఓల్లాల తిరుపతి (180 బస్తాలు,రూ.2 లక్షల నష్టం),ఓల్లాల రమేష్ (150 బస్తాలు ,రూ. 1.5 లక్షల నష్టం) కూడా భారీ నష్టాన్ని చవిచూశారని చెప్పారు. వంగర పెద్దగుట్టల కట్టు కాలువ తెగిపోవడంతో పంటలు పూర్తిగా కొట్టుకుపోయాయని వివరించారు. సైదాపూర్ మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన రైతు చల్లూరి లింగయ్య రెండెకరాల వరి పొలం వరదలతో మునిగి సుమారు రూ. 1 లక్ష నష్టం చవిచూశారని తెలిపారు. ఈ ఘటనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం స్పందించకపోవడం దురదృష్టకరమని వెంకటస్వామి మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. తార్వాలో వర్షం కారణంగా నష్టపోయిన వారికి ప్రభుత్వం ఇచ్చినట్లుగానే ఈ రైతులకు కూడా బేషరతుగా నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడమే చెకుముకి టాలెంట్ టెస్ట్

### శ్రీరామ్ రఘుపతి



**చిట్యాల, నవంబర్ 04 (జనంసాక్షి):** విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికే టాలెంట్ టెస్ట్ అని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి , జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రతినిధులు వేల్పుల రాజు రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చెకుముకి మండల కన్వీనర్ సూధం సాంబమూర్తి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులలోను ప్రతిభను బయటకు తీయడమే చెకుముకి టాలెంట్ టెస్ట్ కర్తవ్యం అని తెలిపారు. వివిధ పాఠశాల స్థాయిలో ఈనెల 7న, మండల స్థాయిలో ఈనెల 21వ తేదీన పరీక్షలను నిర్వహిస్తున్నామని అన్నారు.వీటి ద్వారా విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించడానికి దొహదపడు 0తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కూచనపల్లి శ్రీనివాస్, సాంబారి రామనారాయణ ,నీలిమారెడ్డి, సరళ దేవి, విజయలక్ష్మి, సుజాత, మౌనిక,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న మహా రుద్ర యాగం



**పరకాల, నవంబర్ 4 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 17వ తేదీన మహా రుద్రయాగం నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో వాయిదా పడిన రుద్రయాగ మహోత్సవం ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పరకాల పట్టణం లోని దేవాలయాల అన్నింటిలోని దేవతలను దర్శించుకుని దేవతామూర్తులు, గ్రామదేవతల ఆశీర్వాదం కొరకు కుంకుమేశ్వర ఆలయ యాగశాల నుండి సర్వదేవతారాధన మహోత్సవాన్ని భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలగోరి రాజేశ్వరరావు, తోట రవి, గోవింద సంధ్యా సత్య నారాయణ, మహా రుద్రయాగ సమితి అధ్యక్షులు ఎర్ర లక్ష్మణ్, కన్వీనర్ గందే రవి, కోకన్వీనర్ ఆమదాలపల్లి అశోక్, ప్రధాన కార్యదర్శి పల్నాటి సతీష్, కోశాధికారి తోట భద్రయ్య, అడగాని సుదర్శన్, మూడతనపల్లి చేరాలు, పిట్ట వీరస్వామి, పంచగిరి భాస్కర్, వసంత, కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తహసీల్దార్ కె.రవి కుమార్



**మల్హర్, నవంబర్ 04 (జనంసాక్షి):** మండలంలోని మానేరు పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలి అని మండల తహసీల్దార్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .లోయర్ మానేరు డ్యామ్ ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలు మరియు మిడ్ మానేర్ రిజర్వాయర్ నుండి వస్తున్న వరద డ్యామ్ లోకి వచ్చి చేరడంతో, ప్రాజెక్టు నీటి మట్టం క్రమంగా పెరుగుతు గరిష్ట స్థాయికి చేరుకుంది.ఈ రోజు అనగా తేది. 04.11.2025 ఉదయం 11:30గంటలకి స్పిల్వే వరద గేట్లు ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయబడు ను.ప్రాజెక్టు దిగువన నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం మానేరు నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ హెచ్చరికలు మానేరు నదికి వరదలు ఉన్నన్ని రోజులు వరకు వర్తిస్తాయని గమనించగలరు అని సూపరిండెంట్ ఇంజనీర్ ఇరిగేషన్ పి. రమేష్ తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ అడెల్లీ మహా పోచమ్మ విగ్రహ పున :ప్రతిష్ట మహోత్సవం

### వారం రోజులుగా యజ్ఞ యాగాలు నిత్యం వేల సంఖ్యలో భక్తులు హాజరు



**సారంగాపూర్, నవంబర్4 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని ప్రసిద్ధి చెందిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్టాపన వేడుకలు సోమవారం నుండి శుక్రవారం వరకు కొనసాగు తాయి. శ్రీ గురుమంచి చంద్రశేఖర శర్మ శతాధిక ప్రతిష్టాపన చార్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతుంది. సోమవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.భక్తులు అమ్మవారిని దర్శించు కొని కార్యక్రమాలను పరిశీలించారు. ఉదయాన్నే భజన బృందాలు, మంగళ వా యిద్యాల నాదం మధ్య అమ్మవారి విగ్రహాన్ని అడేల్లి గ్రామం నుండి ఆల యనికి చేర్చి ప్రత్యేక ఏర్పాటు చేసిన నీటిలో విగ్రహాలను జలనివాసం చేసారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో మహాగణపతి పూజ, పుణ్యాహవ చనం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతల పూజలు, మహాగ ణపతి హెూమం, జలాధివాసం వంటి పవిత్ర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు మంగళ వారం 8 గంటల నుండి నిత్య విధి, చండీ పారాయణం, సహస్ర కలశ స్థాపన, చండీ హెూమం మరియు ధాన్యాది వాసము చేశారు. పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులకు నిత్యాన్నదానం కార్యక్రమం ఆలయ కమిటీ నిర్వహించింది. అమ్మవారి మాలధారణ వేసిన స్వాములు గ్రామ గ్రామాన చంద రూపంలో డబ్బులు పొదుపు చేస్తున్నారు. మండల రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు ద్వారా డబ్బులు సేకరించి అమ్మవారి విగ్రహ పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం విజయవంతం చేస్తున్నారు.

## నషా ముక్త్ భారత్ అభియాన్

- యువత మత్తు వీడి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి
- మహిళా ఎస్సై జ్యోతి మణి



**ఖానాపూర్ నవంబర్ 04 (జనంసాక్షి):** పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని బజరంగదళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహిళా ఎస్సై జ్యోతి మణి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని యువతను నిర్వీర్యం చేయడానికి యువతకు డ్రగ్స్ ను అలవాటు చేస్తున్నారని అన్నారు. యువత కు డ్రగ్స్ అలవాటు చేసి వారిని బలహీనులుగా వాచి వారి భవిష్యత్తుపై ప్రభావితం చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో 6.5 కోట్లమంది యువకులు డ్రగ్స్ కు బానిస అయినారని, 7,8,9,10 వ తరగతులు చదువుతున్న విద్యార్థులు 10 శాతం వరకు ఉన్నారని అన్నారు. విద్యార్థులు చెడు మార్గంలో కాకుండా మంచి వైపు వెళ్లి భవిష్యత్తు ను బంగారు మయం చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాశవేణి ప్రణయ్, వ్యాపారవేత్త జితేందర్, దర్శనాల రాకేష్, రాజశేఖర్, లోకేష్, మధుకర్, సంజయ్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మండలంలోని జంగేడు కేజీబీవి పాఠశాలలో మంగళవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు జంగేడు కేజీబీవి పాఠశాలలో డి హెచ్ డబ్ల్యూ, సిహెచ్ఎల్, సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, బాలకార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు,రక్షణ, బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యలపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ ఈడబ్ల్యు అనూష, చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి, సాయిరాం, సఖి మాధవి, కేజీబీవీ ఎస్ఓ ఈశ్వరి, టీచర్స్, బాలికలు పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థి అదృశ్యం

### దొరికిన ఆచూకీ



**చెన్నారావుపేట, నవంబర్ 4(జనంసాక్షి):** బీటెక్ విద్యార్థి అదృశ్యమైన సంఘటన మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో సోమ వారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన గుండెబో యిన సాంబయ్య కుమారుడు గణేష్ నర్సం పేటలోని బిట్స్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదు వుతున్నాడు. ఆదివారం కళా శాలకు వెళుతున్నానని చెప్పి ఉదయం 9 గంటలకు ఇంట్లో నుండి వెళ్ళాడు. సాయంత్రం 6 గంటల వరకు కూడా ఇంటికి తిరిగి రాలేదు. అతనికి ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. చుట్టుపక్కల గ్రామాలలో, బంధువుల ఇళ్లలో వెతికిన అతని ఆచూకీ దొరకలేదు. దీంతో సోమవారం పోలీస్ స్టేషన్లో తమ కుమారుడి ఆచూకి తెలుపాలని కోరుతూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విద్యార్థి తండ్రి సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం వేళలో నర్సంపేటలోని తమ బంధువుల ఇంటి వద్ద ఉన్నట్లు పోలీసులు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. తీసు కువచ్చిన విద్యార్థి గణేష్ను తన తండ్రి సాంబయ్యకు అప్పగించినట్లు తెలిపారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్లను అమలు చేయాలి

### తహసిల్దార్ ఆబిద్ అలీ కి వినతి

**చెన్నారావుపేట, నవంబర్ 3(జనంసాక్షి):** బిసి రిజర్వేషన్ల సాధన సమితి నాయకులు జస్టిస్ ఈశ్వరయ్య, చిరంజీవులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బాలరాజు గౌడ్ ల పిలుపు మేరకు చెన్నారావుపేట తహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీకి 42 శాతం బిసి రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు చేయుటకు బిల్లును 9వ షెడ్యూల్లో వచ్చే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విజ్ఞాపన పత్రాన్ని సోమవారం అందించారు. 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి, బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రజక సంఘం నాయకులు , ఉప్పుల బిక్షపతి, మర్రి రమేష్, మంతెన బాబు, చెరిపెల్లి అఖిల్, మిట్టపల్లి రవళి, బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ చెన్నా రావుపేట మండల కోఆర్డినేటర్ అలువాల శ్రీనివాస్, పాల్గొన్నారు.



# కోతులను తరలించాలని ర్యాలీ

## తహసిల్దార్ కు మెమొరాండం

**ఖానాపూర్ నవంబర్ 04 (జనంసాక్షి):** పట్టణంలో కోతులను నివారించాలని కోరుతూ పట్టణ ప్రజలు ఉద్యమ బాట పట్టినారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి ర్యాలీగా వెల్లి తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ మాట్లాడారు. కోతులను తరలించేవరకు ఉద్యమం ఆగదన్నారు. గత సంవత్సరం కోతుల దాడిలో వృద్ధురాలు మృత్యువాత పడిందన్నారు. పట్టణంలో విచ్చలవిడి కోతుల సంచారంతో జనజీవనం స్తంభించిపోతుందని భయం గుప్పెట్లో ప్రజలు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుమీద కోతులు విచ్చలవిడిగా సంచరించడంతో, రోడ్డుమీద నడవడం దినదిన గండంగా మారిందన్నారు. ప్రజల ప్రాణాలను హరిస్తున్న కోతులను తక్షణమే అధికారులు ఇక్కడి నుండి పునరావాస కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు. కోతులను తరలించకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కోతుల తరలింపు పై మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కోతుల నివారణ ఉద్యమ ప్రారంభకులు అమంద శంకర్, పంబాల భీమేష్, అల్లాడి వెంకటేశ్వర్లు, బీసీ రాజన్న, సంజీవ్ రావ్,



నంది రామయ్య, కిషన్ రెడ్డి, శేఖరయ్య, పి. గంగాధర్, ఎం ఏ వకీల్, అమంద రాజలింగు, లాండేరి శ్రీనివాస్, చంద్రహాస్, బీసీ రమేష్, ప్రవీణ్, ప్రభాకర్, ప్రమోద్ కుమార్, వినోద్ కుమార్, రాము, సంపత్ రావు, సతీష్ కుమార్, గట్ల నర్సయ్య, నరేందర్, రాజేందర్, రాజేశ్వర్, సురేష్, దాసరి శ్రీనివాస్, రమేష్, నిమ్మల శ్రీనివాస్, చంద్రశేఖర్, వాహబ్ ఉద్దీన్, జమీర్, రషీద్ ఖాన్, ఆడెపు శివ సాయి, నరేష్, పోశెట్టి, ఎనుగందుల నారాయణ, ఎనుగందుల కుమార్, అప్సర్, తదితరులు ఉన్నారు.

## హెచ్ఆర్ఏ వర్తింపచేయాలని కలెక్టర్ కి వినతి



**నస్పూర్ (జనంసాక్షి):** మంచిర్యాల,నస్పూర్ మున్సిపాలిటీ లను,ఎనిమిది గ్రామ పంచాయతీలను కలుపుకొని మంచిర్యాల కార్పొరేషన్ గా మారినందున కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు 17శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయాలని పిఆర్టియు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొట్టే శంకర్,బచ్చ మోహన్ రావులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు

### మండల వ్యవసాయ అధికారి జి అనూష

**మహా ముత్తారం నవంబర్ 04 (జనంసాక్షి):** భూసార విశ్లేషణ పత్రాలు రైతులకు మండల వ్యవసాయ అధికారి జి,అనూష అందజేశారు. మంగళవారం మండలంలోని బోర్ల గూడెం రైతు వేదికలో రైతులకు భూసార విశ్లేషణ పరీక్ష పత్రాలను రైతులకు మండల వ్యవసాయ అధికారి జి, అనూష అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనూష మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షల ఫలితాల అనుకూలంగా ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శివ కృష్ణ, ప్రవళిక, శశివర్ధన్, ధ్యాన విస్తీర్ణ అధికారి రాందాస్ మరియు రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### పరకాల సీఐ క్రాంతి కుమార్

**పరకాల, నవంబర్ 4 (జనంసాక్షి):** భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరకాల సిఐ వి. క్రాంతి కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల ఇప్పటికే గ్రామాల్లోని చెరువులు నిండుకుండలా ఉన్నాయని, మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయకూడదని అన్నారు. రోడ్లపై ప్రయాణించేటప్పుడు గుంతలను చూసుకొని వెళ్లాలని, తడిచిన కరెంటు స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉండరాదని, పాత మట్టి గోడలు ఉన్న ఇంట్లోని వారు తమ బంధువుల ఇంటిలోకి వెళ్లి ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో 100 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందగలరని సూచించారు.



## ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ అధికారిణి ఆత్మహత్య


**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న ఇరుప అనిత(30) సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ డి.నరేష్ కుమార్ తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ములుగు జిల్లా, తాడ్వాయి మండలం రంగాపూర్ కు చెందిన ఇరుప అనిత గత ఏడాది కాలంగా భూపాలపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్గా పనిచేస్తోంది. ఇటీవలి కాలంలో ఆమె ఆరోగ్యం సహకరించడం లేదు. ఈ క్రమంలో ఈ నెల3న రాత్రి, భూపాలపల్లిలోని మంజూరునగర్ ప్రాంతంలో తాను అద్దెకు ఉంటున్న నివాసంలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై మృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వివిధ కోణాలలో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సిఐ నరేష్ కుమార్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడలకు కస్తూర్బా విద్యార్థుల ఎంపిక



**పాలకుర్తి, నవంబర్ 04 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి ఖో-ఖో, వాలీబాల్. పోటీలకు మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ధర్మకంచలోని మినీ స్టేడియంలో రాష్ట్రస్థాయి ఖో-ఖో, వాలీబాల్ పోటీలకు ఎంపికలు జరిగినట్లు ఆమె తెలిపారు. ఈ ఎంపికల్లో కస్తూర్బా పాఠశాలకు చెందిన 14 సంవత్సరాల బాల బాలికల ఖో-ఖో పోటీల ఎంపికల్లో జి. సింధు. 17 సంవత్సరాల బాలబాలికల ఖో-ఖో పోటీల్లో జి.సంయుక్త. రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారని తెలిపారు.అదేవిధంగా 14 సంవ త్సరాల బాలబాలికల వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఇదే పాఠశాల కు చెందిన కె.అర్చిత ఎంపికైనట్లు ఆమె తెలిపారు. త్వరలోనే హనుమ కొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి.ఈ. టి.సుధారాణి ఉన్నారు.

## పిడుగుపాటుకు గుర్రై రైతు మృతి



**పరకాల రూరల్, నవంబర్ 4 (జనంసాక్షి):** పిడుగుపాటు గుర్రై రైతు, ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన పరకాల మండలం పోచారం గ్రామంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోచారం గ్రామానికి చెందిన రైతు పూస మహిపాల్ రెడ్డి(49) మంగళవారం రోజున తన వ్యవసాయ పొలంలో ప నులు చేస్తుండగా సాయంత్రం 4 గంటల సమయంలో పిడుగు పడ టంతో మృతి చెందినట్లు తెలిపారు. రైతుతో పాటు ఒక ఎద్దు మృత్యు వాత పడింది. దీంతో గ్రామంలో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించిన ఎస్ఎఫ్ఐ నాయకులు




**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 4 (జనంసాక్షి) :** రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ ఉన్నారు మంగళవారం ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసు ను ముట్టడించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉంది ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్ బొచ్చు ఈశ్వర్ చెన్నూరి సాయికుమార్ మల్లేష్ ఎండి , ఇస్మాయిల్ రాకేష్ రెడ్డి పవన్ కుమార్ అభిషేక్ అరుణ్ సందీప్ సూరజ్ రాహుల్ రణదీప్ అరుణ్ కుమార్ శేఖర్ పాల్గొన్నారు.


## పశువులకు గాలి కుంటు టీకాలు వేయించాలి



**కాటారం, నవంబర్ 04, (జనంసాక్షి):** పశువులకు తప్పనిసరిగా గాలికుంటు టీకాలు వేయించాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ గోపాల కృష్ణమూర్తి పాడి రైతులకు సూచించారు. కాటారం మండలం దేవరాంపల్లి, రేగుల గూడెం గ్రామాలలో పశు వైద్యాధికారులు డాక్టర్ ధీరజ్, రమేష్ తో కలిసి సుమారు 125 గేదెలకు, 74గోజాతి పశువులకు టీకాలు వేశారు. మండల ంలోని ప్రతి గ్రామంలో పాడి రైతులు తప్పనిసరిగా తమ పాడి పశువులకు ప్రభుత్వం ద్వార ఉచితంగా అందించే గాలికుంట టీకాలను వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు తుంగల రాజశేఖర్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూము కోసం దరఖాస్తు చేసుకోండి

**బెల్లంపల్లి, నవంబర్ 4, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రజలు డబుల్ బెడ్ రూము కోసం దరఖాస్తు చేసుకోవాలని బెల్లంపల్లి తహసీల్దార్ లావుడ్య కృష్ణ కోరారు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లు కొరకు జిల్లా కలెక్టర్, మంచిర్యాల ఆదేశాల మేరకు అర్హత కలిగి ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఆసక్తి గలవారు ఈనెల6 నుంచి 16వరకు మీసేవ కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బెల్లంపల్లి పట్టణ ప్రజలు ఆసక్తిగల, అర్హత కలిగి ఉండి దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలు ఇట్టి విషయమును గమనించి రెండు పడక గదుల ఇండ్లు కోసం మీసేవ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకొని, పథకానికి లబ్ది పొందాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, మొబైల్ నెంబరు, ఇతర ఆధారాలతో పాటు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## ఆటలతోనే విద్యార్థులకు మానసిక ఆరోగ్యం

### స్కూల్ గేమ్స్‌ను ప్రారంభించిన ఎస్ఐ చల్ల రాజు



**ములుగు/వెంకటాపూర్,నవంబర్04(జనం సాక్షి):**వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు మంగళవారం రోజున ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని వెంకటాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆప్ పోలీస్ చల్ల రాజు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంబించాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా ముందుకు రావాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు.క్రీడా స్ఫూర్తి ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని,తాము ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ ను కనబర్చాలని,విద్యార్థులకు సూచించాడు. ఈ కార్యక్రమ లో ఉపాధ్యాయులు మరియు క్రీడాకారులైన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మాస్టర్ ఐలయ్యకు ఘనంగా వీడ్కోలు

### తొర్రూర్ హైస్కూల్లో ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానోత్సవం



**తొర్రూరు, నవంబర్ 4 (జనం సాక్షి):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ బోధిస్తున్న బత్తుల ఐలయ్య ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం పాఠశాల ఆవరణంలో హెచ్ఎం లక్ష్మీనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోషల్ మాస్టర్ ఐలయ్య మనెమ్మ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమన్నారు. సోషల్ ఉపాధ్యాయుడు ఐలయ్య తన సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాడని కొనియాడారు. విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేవన్నారు. సోషల్ మాస్టర్ ఐలయ్య మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని, ఈ వృత్తిలో విద్యార్థులకు సేవలందించి పదవీ విరమణ పొందుతుండటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఐలయ్య మనెమ్మ దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ, బంధుమిత్రులు, విద్యార్థులు శాలువాలు, మేమొంటో, పూలదండలతో ఘనంగా సన్మానించారు. నెల్లికుదురు మండలం రామన్నగూడెం గ్రామంలో చేసిన సేవలను గుర్తుపెట్టుకుని పూర్వ విద్యార్థులు గుండా నాగరాజు, సొల్లేటి సంతోష్ రెడ్డి, ఆకుతోట రాజేందర్, ఆకుతోట సంతోష్ ఏసీ ని బహూకరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు, ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ రెడ్డి, వేణు మాధవరెడ్డి, శీను బాబు, రవి, మద్ది లింగమూర్తి, పూర్వ విద్యార్థులు చీకటి వీరన్న గౌడ్, బండి వెంకన్న, గాండ్ల వీరన్న, పెరుమాండ్ల కృష్ణ, గాజుల రవి, పంజాల నరసయ్య, మంజుల, మమత, రజిని, కల్పన, కొమురమ్మ, , ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టాల సర్వే పారదర్శకంగా జరగాలి

### కొమ్ము రమేష్ యాదవ్ హెచ్చరిక

**నెక్కొండ, నవంబర్ 4 (జనం సాక్షి)**నెక్కొండ మండలం కేంద్రంలోని మొన్నటి తుఫాన్ ప్రభావంతో అనేక గ్రామాల్లో పంటలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఈ క్రమంలో అధికాం ులు ప్రస్తుతం గ్రామాల వారీగా పంట నష్టాల సర్వే చేపట్టారు.ఈ సర్వే పూర్తయిన వెంటనే నష్టపోయిన రైతుల జాబితాను గ్రామపంచాయతీలలో ప్రదర్శించి పారదర్శకత పాటించాలని ప్రముఖ న్యాయవాది, భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు.నష్టపరిహారం ప్రకటనకు ముందు రైతుల వివరాలను ప్రజలకు తెలియజేయడం ద్వారా అన్యాయం జరగకుండా ఉండుతుందని ఆయన పేర్కొనా ్నరు. లేనిపక్షంలో పార్టీ తరఫున ఆందోళనకు దిగాల్సినహెచ్చ రించారు. ప్రభుత్వం అలాగే అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆరు నెలలుగా నిరసనలు తెలియజేస్తున్న మహిళలపై కరుణ చూపని ఎమ్మెల్యే

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్



**తొర్రూరు , నవంబర్ 04 (జనం సాక్షి):** ఆరు నెలల నుండి ఇండ్లు లేని నిరుపేద మహిళలు పలు రకాలుగా నిరసన తెలుపుతున్న సాటి మహిళలనే భావనతో కూడా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కరుణ చూపకపోవడం విడ్డూరమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ విమర్శించారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులో నిర్మాణాలు పూర్తి అయిన డబుల్ బెడ్ రూముల వద్ద సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు చెట్టు కింద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ ఆరు నెలలుగా వివిధ రకాలుగా అధికారులు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడంతో పాటు పలు రకాల నిరసనలు తెలియజేస్తున్న కూడా ఎమ్మెల్యేకు సాటి మహిళలని కూడా కరుణ కలగడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా సాటి మహిళలు పడుతున్న బాధలను అర్థం చేసుకొని మహిళల వద్దకు వచ్చి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, సిపిఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు రెడ్డబోయిన అరుణ, గద్దల మంజుల, గుజ రేణుక రవి, ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులు రేవూరి శీను, రెడ్డబోయిన నరేష్, భరత్, గుండ్ల వెన్నెల, పత్రి అనూష, భారతమ్మ, వెంకటమ్మ, మంజుల కృప తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్-2025 కు మహాదేవపూర్ ఉపాధ్యాయులు



**కాళేశ్వరం , నవంబర్ 05 , ( జనం సాక్షి)**ఛత్తీస్ ఘడ్ రాజధాని రాయ్ పూర్ లో ఈ నెల 5వ తేది నుండి 8వ తేది వరకు జరగనున్న నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్ లో మహాదేవపూర్ బాలుర పాఠశాల సైన్స్ టీచర్ బి. ప్రభాకర్ రెడ్డి, మరియు బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మడక మధు పాల్గొననున్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 162 మంది సైన్స్ టీచర్స్ ఎంపికయ్యారు. తెలంగాణా నుండి ఎంపికైన ముగ్గురిలో ఇద్దరు మన మహాదేవపూర్ ఉపాధ్యాయులు ఉండడం గర్వకారణం. ఈ కాన్ఫరెన్స్‌నెట్వర్క్ ఆఫ్ ఆర్గనైజషన్స్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ కమ్యూనికేషH□ (%NOSTC%),, çkþ(%ISRO%), నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్‌నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్(%NCSC%),ఇండియన్ యంగ్ ఇన్వెంటర్స్ అండ్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్(%ïׂ××జ%) లు సంయుక్తంగా నిర్వహిస్తు న్నాయి.ఈ కాన్ఫరెన్స్ గత పద్నాలుగు సంవత్సరాలుగా సైన్స్ అభివృద్ధికి కృషి చేస్తూ, సైన్స్ మరియు మాథ్స్ టీచర్స్ కు వేదికగా టీచర్స్ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తోంది. ఈ కాన్ఫరెన్స్ ప్రముఖ శాస్త్రవేత్తలతో సంభాషించడానికి అవకాశం కల్పిస్తూ యువ వర్ధమాన శాస్త్రవేత్తలను ప్రోత్సహి ాస్తుంది .ఉపాధ్యా యులు, ఆవిష్కర్తలు, పరిశోధకులు తమ వినూత్న ఆలోచనలను, ప్రాజెక్టులను మరియు పరిశోధన పత్రాలను ప్రదర్శించడానికి ఈ కాన్ఫరెన్స్ చక్కని వేదిక.దీనికి ఎంపికైన ఉపాధ్యాయులను మండల విద్యాధికారి, ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### మంచిర్యాల డిసిపి భాస్కర్



**లక్షెట్టిపేట నవంబర్ 4, 2025: జనం సాక్షి**

ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ అన్నారు. లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి డిసిపి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ పోలీసులు పనిచేస్తున్నది ప్రజల రక్షణ కోసమే అని అన్నారు. నిత్యం మన ప్రాంతాల్లో వాహనాలపై వెళ్తున్న వారు వివిధ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అలా వాళ్లు చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇట్టి ప్రమాదాలకు కారణాలు కేవలం మనం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే అన్న విషయం మనం ప్రతి ఒక్కరం గుర్తుంచుకోవాలని మనమే కాకుండా మన వాళ్లకు కూడా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రజల కుటుంబాల సంతోషం ఉండాలని ఎన్నో విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రమాదాల్లో గాయపడ్డ వాళ్లని చనిపోయిన వాళ్ళని చూస్తే మనసు చలించిపోతుందని అలాంటి ప్రమాదాలకు నిర్లక్ష్యం మనం రూల్స్ పాటించకపోవడం అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క డ్రైవర్ గాని ప్రతి ఒక్క వాహనదారుడు గాని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. బైక్ నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని కారు నడిపి సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని స్కూల్ పిల్లలను జాగ్రత్తగా డ్రైవర్లు తీసుకుపోవడం చేయాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని రాష్ డ్రైవింగ్ నేరంగా భావించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను సరిచూసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం కొంతమందికి హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షట్ పేట సిఐ రమణమూర్తి, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష తోపాటు పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, వాహనదారులు డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట నవంబర్ 4, 2025 (జనంసాక్షి):** మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 - 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35- 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర



చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో

## మాజీ ఎమ్మెల్యే ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తు పై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరుతూ యూసుఫ్ గూడ డివిజన్లో మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఓట్ల కోసం ఒక్క చెల్లని వ్యక్తి, గతంలో పోటీ చేసిన వ్యక్తికి, ప్రజలు తిరస్కరించిన వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి మేము గెలుస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రతి ఒక్కరు బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఆయన వెంట భూపాలపల్లి బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి పనులలో

## పురోగతి సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కాళేశ్వరం అభివృద్ధి పనులలో పురోగతి సాధించాలని, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధి పనులలో వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయా నికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచిం చారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచా యతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలను పరిష్కరించాలి

- కేటీకే 5 ఇంక్లైన్ గనిలో మ్యాన్ రైడింగ్ పొడిగించాలి
- ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్



**భూపాలపల్లి, నవంబర్ 4 (జనంసాక్షి):** వివిధ గనులపై పెండింగ్ లో ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కేటీకే ఫైవ్ ఇంక్లైన్లో మ్యాన్ రైడింగ్ ను పొడిగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్ కోరారు.కెటికె5 ఇంక్లైన్ గని మేనేజర్ ను ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి గనిలో కార్మికుల సమస్యలను మేనేజర్ కు వివరిం చారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వన్ సీం మ్యాన్ రైడింగ్ పొడగింపు కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని ఈసందర్భంగా గుర్తు చేశారు. అలాగే ఎస్ఎస్ 2 డిస్టిక్ నందు వెంటిలేషన్ మెరుగుపరచాలని అన్నారు. రెస్ట్ షెల్టర్ శుభ్రం చేయించాలని మేనేజర్ ను కోరారు. మైనింగ్ స్టాఫ్ గదులలో వైట్ వాషింగ్ చేయించి సరిపడు కుర్చీలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీలు సుధాకర్ రెడ్డి, పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి పాల్గొన్నారు.

# చిన్నారి చిన్మయి నీ పరామర్శించిన జాన్సన్ నాయక్



**కడెం నవంబర్ 4 (జనంసాక్షి):** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన సౌ డారపు నరేష్బికవిత దంపతుల ఇద్దరు కుమార్తెలు అయితే గత వారం రోజుల క్రితం పెద్ద కుమార్తెకి అకస్మాత్తుగా సౌడరపు చిన్మయి బ్రెయిన్ ట్యూమర్ తో హైదరాబాదులోని రెయిన్బో ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసు కున్న బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ హైదరాబాద్ లోని రెయిన్బో ఆస్పత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు అధైర్య పడకండి అండగా ఉంటా నని మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

# రోడ్డు ఆక్రమించిన వ్యాపారస్తుల పై పిర్యాదు చేసిన కాలనీ వాసులు




**వరంగల్ ఎంజీఎం, నవంబర్ 4(జనంసాక్షి):** వరంగల్ 43 వ డివిజన్ నాయుడు పెట్రోల్ పంప్ సర్కిల్ నుండి తిమ్మాపూర్ క్రాస్ రోడ్ వరకు వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిలో జరుగుతున్న వరుస ప్రమాదాల గురించి శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు ఈరోజు మామునూరు సిఐని కలిసి రోడ్డుకు ఇరువైపుల ఉన్న షాప్స్ ముందు రోడ్డును ఆక్రమించి షాపులవారు వ్యాపారాలు కొనసాగిస్తున్నారని అందు వల్ల రవాణాకు అసౌకర్యం కలిగి పెద్దఎత్తున రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు ఆందోళన చెందుతూ ఎస్.హెచ్.ఓ మామునూరు కు పత్రం అందించి వివరించారు.. ఈ విషయం పై సిఐ సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న వ్యాపారస్తుల వల్ల ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా మరియు ప్రమాదాలు జరగకుండా తగిన ఏర్పాట్లు చేస్తామని చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక కాలనీ అధ్యక్షులు పోలుసాని సుభాష్ రావు, మరియు సత్యసాగర్ సత్యసాయి నగర్ వాసి తరగల శ్రీధర్ మరియు రెండు కాలనీల వాసులు పాల్గొన్నారు.

# ఈ రోజు డయల్ యువర్ డి.ఎం. కె.పండరీ



**నిర్మల్ రూరల్, నవంబర్04, (జనంసాక్షి):** ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో బుధవారం డయల్ యువర్ డి.ఎం.కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపోమే నేజర్ కే పండరి తెలిపారు. ప్రయాణికులు సూచనలు, సలహాలు, బస్సుల సమయాల మార్పు ఇంకా ఏమయినా మాట్లాడాలను కుంటే నేరుగా డిపోమేనేజర్ తోటే మాట్లాడవచ్చని ఆయన పేర్కొన్నారు. ఉదయం 11 గం!! ల నుండి 12 గం!! ల వరకు 9959226003 లో మాట్లాడాలని ఆయన తెలిపారు.

# జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం

## ఈరోజుతో ముగిసింది



**మహదేవపూర్ అక్టోబర్ 4 (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశా ల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్పి ఓ డి రమేష్ ఆధ్వర్యంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటరీలతో మహదేవపూర్. బెగులుర్ గ్రామంలో ఏడు రోజులుగా ఏర్పాటుచేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిర ం మంగళవారం రోజుతో ముగిసిన సందర్భంగా గ్రామంలో ఓటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభా ఏర్పాటు చేసుకుని కళాశా ల ప్రిన్సిపాల్ నరసయ్య మాట్లాడుతూ. ఎన్ఎస్-ఎస్ వాలంటరీలు ఏడు రోజులుగా మొదటిరోజు మొక్కలు నాటినారు. రెండవ రోజు హెల్త్ క్యాంప్. మూడవ రోజు ఫ్రైడే డ్రై డే. నాలుగవ రోజు పాఠశాలలో పరిశుభ్రత. ఐదవ రోజు గ్రామంలో స్వచ్ఛభారత్. ఆరవ రోజు డ్రగ్ సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు. ఏడవ రోజు ఎన్ఎస్ఎస్ క్యాంప్ గ్రామంలో సేవా దృక్పథం ఏర్పాటు చేసుకొని ఏడు రోజులే కాదు ఎల్లకాలం సేవ దృక్పథంతో అలవర్చుకోవాలని విద్యతో పాటు సామాజిక సేవచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ మూర్తి. కళాశాల అధ్యా పకులు. సంధ్య. శ్వేత. రమాదేవి . అధ్యాపకులు కర్ణ ప్రకాష్ మహేందర్ . పంచాయతీ కార్యదర్శి.ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం!

గదులలో భవనం పై పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులను నిర్వర్తిస్తున్న వైద్యాధికారిని, సిహెచ్ఓ, స్టాఫ్ నర్స్ లు, ఫార్మసిస్ట్, ఇతర వైద్య సిబ్బంది బిక్కుబిక్కుమంటూ తమ గదులలో కూర్చొని విధులను నిర్వర్తిస్తున్నామని తెలిపారు. భవనం పై పెచ్చులు ఊడి ఎప్పుడు మీద పడి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అలాగే మండలంలోని గ్రామాలలోని ప్రజలు, గర్భిణీలు, రోగులు వైద్యం కోసం నిత్యం ఇక్కడికే వస్తుంటారు. శిథిలావస్థకు చేరిన భవనంలోని గదులలో పై పెచ్చులు ఊడి కింద పడుతుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వైద్యం చేసుకొని



వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆరుబయటనే వేసిన బల్లాలపై కూర్చుని లోపలికి వైద్యులు పిలిచినప్పుడు వెళ్లి వైద్యం తీసుకొని వెళ్ళిపోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భవనానికి మరమ్మత్తులు చేపట్టాలి లేకుంటే నూతన భవనం నిర్మించాలి**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రభుత్వ పాలకులు వెంటనే స్పందించి శిథిలావస్థకు చేరిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనానికి మరమ్మత్తులు చేపట్టాలని లేకుంటే శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించి మెరుగైన వైద్యం అందే విధంగా చూడాలని ఆసుపత్రికి వచ్చే రోగులు, గర్భిణీలు, మండల ప్రజలు, వైద్య సిబ్బంది కోరుతున్నారు.

## డిజిటల్ తెలంగాణలో మీసేవ పాత్ర కీలకం

దానిలో ముఖ్యంగా కుల ధృవీకరణ పత్రం పునః జారీ, ఆధార్ నెంబర్ ఉంటే చాలు కేవలం 2 నిమిషాల్లో అందించబడుతుందని తెలిపారు. గ్యాప్ సర్టిఫికేట్, ఇంతకుముందు మాన్యువల్ గా తాసిల్దార్ కార్యాలయంలో ఇచ్చేవారు ఇప్పుడు నేరుగా మీ సేవ కేంద్రం ద్వారా అప్లై చేసుకోవచ్చు. నివాసం, ఆదాయం, ఈబిసి, ఈడబ్ల్యూఎస్, జీఏపి వంటి సర్టిఫికెట్ల ఎప్పుడంటే అప్పుడు ప్రింట్ (రీ-ప్రింట్) తీసుకునే అవకాశముందని, తెలిపారు. మీ సేవ సెంటర్ కు వచ్చిన ప్రజలకు మీసేవ సర్వీసులు మాత్రమే కాకుండా మిగతా అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందిస్తున్నామన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

**మండల పశువైద్యాధికారి డా.శ్రీకాంత్**



**మంగపేట నవంబర్ 04 (జనంసాక్షి) :** పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలను వేయించాలని మండల పశు వైద్యాధికారి డా. శ్రీకాంత్ తెలిపారు. మంగళవారం పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కత్తిగూడెం గ్రామంలో టీకాలు వేయడం జరిగిందని అలాగే గాలికుంటు నివారణ టీకాల పనితీరును తెలుసుకోవడం కోసం పశువుల నుండి రక్త నమోరను సేకరించడం జరిగినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యులు డా.కొమ్ము సుధాకర్, డా.రజిత పశువైద్య సిబ్బంది పూజ, ఈశ్వరమ్మ, ప్రైవేట్ వ్యాక్సినేటర్స్ రాధాకృష్ణ, రాజు పాల్గొన్నారు.

## నీటి సరఫరా అంతరాయం

**నెక్కొండ, నవంబర్ 4( జనం సాక్షి) :** నెక్కొండ మండల కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో మెయిన్ పైప్‌లైన్ దెబ్బతినడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు వెంటనే స్పందించి మరమత్తు పనులు ప్రారంభించారు. గ్రామపంచాయతీ సిబ్బంది సమాచారం మేరకు, పైప్‌లైన్ మరమత్తు పనులు పూర్తయ్యే వరకు రెండు రోజులపాటు నీటి సరఫరా నిలిచే అవకాశం ఉందని తెలిపారు. కాలనీవాసులు తగిన నీటి నిల్వలు చేసుకోవాలని, మరమత్తు పనులకు సహకరించాలని కార్యదర్శి దయ్యాల సదానందం విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్‌కు మహాదేవపూర్ ఉపాధ్యాయులు ఎంపిక





**మహాదేవపూర్, అక్టోబర్ 4 (జనంసాక్షి) :** చత్తీస్‌ఘడ్ రాజధాని రాయపూర్ లో జరగనున్న నేషనల్ సైన్స్ టీచర్ కాన్ఫరెన్స్ కు మహదేవ పూర్ ఉపాధ్యాయులు ఎంపికైనట్లు తెలిపారు. చతీస్ ఘడ్ రాజధాని రాయపూర్ లోఈనెల 5వతేదినుండి 8వ తేది వరకు జరగనున్న నేషనల్ సైన్స్ టీచర్స్ కాన్ఫరెన్స్ లో మహాదేవపూర్ బాలుర పాఠశాల సైన్స్ టీచర్ బి. ప్రభాకర్ రెడ్డి, బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మడకమధు ఎంపికైనారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మొత్తం 162 మంది సైన్స్ టీచర్స్ ఎంపికయ్యారు. తెలంగాణా నుండి ముగ్గురి ఉపాధ్యాయుల లో ఇద్దరు మహాదేవపూర్ ఉపాధ్యా యులు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులను మండలి విద్యాధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యా యులు అభినందించారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- **సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**
- **భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి పట్టణ సీఐ డి నరేష్ కుమార్ అన్నారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వలన జరిగే అనార్థాలపట్ల యువతలో అవగాహన కల్పించడానికి భూపాలపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ సిఐ డి.నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత బెట్టింగ్ ఆప్స్, ఆన్లైన్ పార్ట్ టైం జాబ్స్ నేరాలు, లోన్ ఆప్స్ వంటి సైబర్ నేరాలకు ఎక్కువగా గురవుతున్నారని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లలు అశ్లీల చిత్రాలు చూడటం, సోషల్ మీడియా ద్వారా ఇతరులకు పంచుకోవడం వంటి చర్యలు నేరమని, అటువంటి వాటి జోలికి ఎవరుకూడా వెళ్లవద్దని, వాటిపైన జాతీయ స్థాయిలో నిఘా ఉంటుందని, ఇదివరకు అలా చూసినవారిపైన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయ్యాయని, వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియాని మంచి కోసం ఉపయోగించు కోవాలని, అనవసర పోస్టులు పెట్టడం, షేర్ చేయడం వంటివి చేయకూడదని, ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని ఉపయోగించు కోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలు నాయక్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజల నేస్తం మంత్రి శ్రీధర్ బాబు

- **వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి మంజూరు**
- **పేద ప్రజలకు అండగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మల్హర్,నవంబర్ 04(జనం సాక్షి) :** మంథని నియోజకవర్గంలోని మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన తిప్పినవేన పద్మ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 2 లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేయించగా మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ఆసుపత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి అందజేశారు. రెండున్నర లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు బాదిత కుటుంబ సభ్యులు కన్నీటి తో కృతజ్ఞతలు తెలిపారు.

దేశంలో 6.5 కోట్ల యువత డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారు

ఖానాపూర్ ఆడిషనల్ ఎస్సై దూట జ్యోతిమణి



**ఖానాపూర్ రూరల్ 4 నవంబర్ (జనం సాక్షి):** దేశంలో 6.5 కోట్ల యువత డ్రగ్స్ కి అలవాటు పడుతున్నారు అని ఖానాపూర్ ఆడిషనల్ ఎస్సై దూట జ్యోతిమణి అన్నారు. మంగళవారం ఖానాపూర్ లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో ఖానాపూర్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖానాపూర్ ఆడిషనల్ ఎస్సై దూట జ్యోతిమణి మాట్లాడుతూ విద్యార్థి దశ నేర్చుకోనే బాల్యం కాబట్టి ఈ దశ లో ఉన్న విద్యార్థులకు యువతకు తల్లిదండ్రులు ఏదీ మంచి ఏది చేడు అనే విషయాలపై వారికి అవగాహన కల్పించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ దేశం యొక్క ఉన్నత అస్థిత్వం ను నాశనం చేయడానికి యువకులకు చేడు దిశగా వెళ్ళడానికి ఈ నషా డ్రగ్ ను అలవాటు చేయడానికి ఇతర దేశాలనుండి డ్రగ్ ను విస్తృతంగా భారత్ లో కి వస్తున్నాయని ఆమె అన్నారు. విద్యార్థులు చెడు మార్గం ను వీడి మంచి మార్గం వైపు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహాజన్ జీతేందర్, దర్శనాల రాకేష్ కాశవేణి ప్రణయ్ ,తంగళపెల్లి రాజశేఖర్, జోగు లోకేష్ ఆడెపు మధుకర్ ,సంజయ్ ,రోహిత్ ,బజరంగ్ దళ్ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యాజమాన్యం పాల్గొన్నారు.

## జీతం ఇప్పించండి సార్...!

**బ్యాంకు మిత్ర ఆవేదన**



**భీమదేవరపల్లి, నవంబర్ 04 (జనం సాక్షి):** గత ఏడాది నుండి ఆగిపోయిన తన జీతాన్ని ఇప్పించాలని ముల్కనూర్ గ్రామానికి చెందిన బ్యాంకు మిత్ర మాడుగుల అనూష ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె భరతమాత మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వేణుకు వినతిపత్రం సమర్పించారు. అనూష తెలిపిన వివరాల ప్రకారం తాను గత 18 నెలలుగా ముల్కనూర్ ఎస్‌బీఐ బ్యాంకు ఆధీనంలో సిఎస్‌పి పాయింట్ (బ్యాంకు మిత్ర కేంద్రం) నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ముల్కనూర్ శాంతి గ్రామైక్య మహిళా సంఘంలో సభ్యురాలిగా కూడా కొనసాగుతున్నట్లు తెలిపారు. అయితే ఆ సంఘంలోని కొంతమంది మహిళలు బ్యాంకు లింకేజీ అప్పులు సకాలంలో చెల్లించకపోవడంతో బ్యాంకు మేనేజర్ నాగరాజు గత సంవత్సరం నుండి తన జీతాన్ని సుమారు రూ.1.70 లక్షలు తన ఖాతాలో హోల్డ్ చేసి ఇవ్వకుండా వేధిస్తున్నాడని ఆమె ఆరోపించారు. తాను పలుమార్లు విన్నవించినప్పటికీ మేనేజర్ స్పందించకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. మేనేజర్ దుస్సహంగా వ్యవహరిస్తున్నారని జీతం అందక కుటుంబ ఆర్థిక ఇబ్బందులు గృహ సమస్యలు తీవ్రతరమయ్యాయని అనూష పేర్కొన్నారు. దీనిపై అధికారులు వెంటనే స్పందించి తన జీతాన్ని విడుదల చేయాలని మేనేజర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## గుంటూరు భూపాల్ రెడ్డికి పరామర్శ



**నెక్కొండ, అక్టోబర్ 4( జనం సాక్షి) :** నెక్కొండ పట్టణ వాస్తవ్యులు గుంటూరు భూపాల్ రెడ్డి ఇటీవల జ్వరం తో హాస్పిటల్ లో ఉన్నారు, హైదరాబాద్ లో మంగళవారం రోజున ఆస్పత్రి నుండి ఇంటికి రాగా వారి కి వెళ్లి పరామర్శించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్, గంధం సుధాకర్, తదితరులు భూపాల్ రెడ్డి ని పరామర్శించారు.